ప్రతిపక్షం

www.prathipaksham.in

మంగళవారం 28.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 217 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu



ఐసీయూలో శ్రేయస్ అయ్యర్ కు చికిత్స 12

రైతుకు నష్టం, కష్టం కలగొద్దు

సజావుగా పంట కొనుగోలు సాగాలి



- భారీ వానలతో అప్రమత్తంగా ఉండాలి
- మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- కలెక్టర్లతో మంత్రుల వీడియో కాన్ఫరెన్స్
- పత్తి తేవడంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి
- 12 శాతం తేమ మించకుండా చూసుకోవాలి
- దూది నాణ్యతగా ఉంటే మద్దతు ధర ఉంటుంది
- వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- పంటల కొనుగోలును నిరంతరం పరిశీలించాలి
- నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 27: రాష్ట్రానికి వర్ష సూచన ఉన్నందున రైతులకు నష్టం కలగకుండా పంటలు కొనుగోలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలుపై చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం ఆదేశాలతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సోమవారం నాడు సాయంత్రం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంటల కొనుగోలుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతాన్ని దృష్టిలో ఉంచుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ 12 శాతానికి మించకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. 12 శాతానికంటే ఎక్కువగా తేమ ఉంటే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశామని పత్తి రైతులకు గరిష్ఠ మద్దతు ధర అందించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

బెంబేలెత్తుతున్న రైతులు

రాష్ట్రంలో వరుసగా కురుస్తున్న వర్షాలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఎక్కడ ఏ సమయంలో వర్షం పడుతుందో తెలియక గందరగోళానికి గురవుతున్నారు. కొద్దిసేపు

..:: మిగతా 2లో



కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ ఉన్నతాధికారులు తరచుగా బదిలీ అవుతున్నారు. కొందరు లూప్ లైన్ పోస్టులకే పరిమితమైతే, రాజకీయ విభేదాలతో కొందరు వీఆర్ఎస్ తప్పక తీసుకోవాల్సి రావడం సాధారణమైంది. పాలనాపర విభేదాలు, కీలక పత్రాల లీకు వంటి ఆరోపణల కారణంగా చాలా మంది అధికారుల కెరీర్ దెబ్బతిన్నది. 'మాది సన్నని తాడుపై నడక లాంటిదే, కండ్లు మూసుకుని ఆదేశాలు పాటించాలి. లేకుంటే పక్కకు తప్పించేస్తారు' అని ఇటీవల ఒక అధికారి వ్యాఖ్యానించడం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతోంది.

మాట వింటారా! వేటు వేయాలా!!

ఉన్నతాధికారులపై రాజకీయ ఒత్తిడి.. తట్టుకోలేక పలువురి స్వచ్ఛంద విరమణ

- కార్యనిర్వాహక వ్యవస్థపై శాసన వ్యవస్థ పెత్తనం
- అనేక మంది అధికారుల కెరీర్ కు విఘాతం
- లోలోపల ఆవేదన చెందుతున్న ఐఏఎస్, ఐపీఎస్ లు
- కండ్లు మూసుకుని ఆదేశాలు పాటించాలని ఓదార్పు
- రాష్ట్రంలో చర్చను రేకెత్తించిన అలీ రిజ్వీ వీఆర్ఎస్
- ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లితో విభేదాలే కారణం!
- గతంలోనూ అనేక మంది అధికారులకు చేదు అనుభవం
- నిరంతరం కొనసాగే రాజకీయ నాయకుల చదరంగం
- పావులుగా మారుతున్న అధికారులు, ఉద్యోగులు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 27: ప్రజాస్వామిక వ్యవస్థను సజావుగా నడిపించడంలో శాసన, న్యాయ, కార్య నిర్వాహక వ్యవస్థలది కీలక పాత్ర. అందుకే భారత రాజ్యాంగం ఈ మూడు వ్యవస్థలకు సమాన హక్కులు కల్పించింది. కానీ, శాసన వ్యవస్థ మిగిలిన రెండు వ్యవస్థలను నియంత్రిస్తున్నదనే విమర్శలు చాలా వినిపిస్తున్నాయి. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఇవే తరహాలో ఉన్నామంటున్నారు. ఇటు శాసన వ్యవస్థ చట్టాలను చేసి, నిర్ణయాలు తీసుకోవాలి. కార్యనిర్వాహక వ్యవస్థ ఆ నిర్ణయాలను అమలు చేయాలి. అమలులో తప్పులు దొర్లితే న్యాయవ్యవస్థ సరిదిద్దాలి. ఇది కేవలం మాటలకు పరిమితమవుతున్నది. శాసన వ్యవస్థ చేసిన నిర్ణయాలను అమలు చేయడంలో రాజకీయ జోక్యం రోజురోజుకు పెరిగిపోవడంతో కార్యనిర్వాహక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు

..:: మిగతా 2లో



కొత్త సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ పేరు ఖరారైంది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ భూషణ్ ఆర్ గవాయ్ తన వారసుడిగా జస్టిస్ సూర్యకాంత్ పేరును కేంద్ర ప్రభుత్వానికి సోమవారం సిఫారసు చేశారు.

11




పాకిస్తాన్-ఆఫ్గానిస్తాన్ చర్చలలో ప్రతిష్టంభన

ఉగ్రవాద నిరోధక చర్యల విషయంలో తాలిబన్ల వైఖరి 'అహేతుకంగా, వాస్తవాలకు దూరంగా' ఉందని పాకిస్తాన్ తీవ్ర ఆరోపణలు చేయడంతో చర్చలలో ప్రతిష్ఠంభన ఏర్పడింది.

11

డిజిటల్ అరెస్ట్ పై సుప్రీం సీరియస్



- మోసాలు నిరంతరంగా సాగుతున్నాయి
- అవి దేశ సరిహద్దులు కూడా దాటుతున్నాయి
- దేశమంతా దీనిపై ఒకే విధానం ఉండాలి
- రాష్ట్రాలు వెంటనే ఎఫ్ఐఆర్ లు సమర్పించండి
- ఈ కేసుల విచారణను సీబీఐకి అప్పగిస్తాం
- హెచ్చరించిన సుప్రీంకోర్టు ధర్మాసనం

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబరు 27: దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. పోలీసులు, న్యాయాధికారులమంటూ నకిలీ కోర్టు పత్రాలతో పౌరులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న మోసాలపై దాఖలైన కేసును సుమోటోగా విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం, సోమవారం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. ఈ తరహా మోసాలకు సంబంధించి నమోదైన ప్రథమ సమాచార నివేదికల (ఎఫ్ఐఆర్) వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. 'దేశవ్యాప్తంగా ఒకేరీతిలో దర్యాప్తు జరిగేలా చూసేందుకు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేస్తున్నాం' అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసాలు కేవలం దేశవ్యాప్తంగానే కాకుండా, దేశ సరిహద్దులు దాటి కూడా

..:: మిగతా 2లో



9 రాష్ట్రాలలో 'ఓటరు సవరణ'

3 కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ

నేటి నుంచే ఈ మహా ప్రక్రియ ప్రారంభం

- డిసెంబరు 9న ముసాయిదా జాబితా
- ఫిబ్రవరి 7న తుది జాబితా విడుదల
- మీడియాతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, అక్టోబరు 27: కేంద్ర ఎన్నికల సంఘం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో రెండో విడత సమగ్ర ఓటర్ల జాబితా సవరణ మంగళవారం నుంచి చేపడతామని ప్రకటించింది. 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో సవరణ కొనసాగుతుందని కేంద్ర సీఈసీ

..:: మిగతా 2లో




చైనాకు నేరుగా బయలుదేరిన విమానం

భారత్– చైనా మధ్య సోమవారం నుంచి విమాన సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఇండిగో విమానం చైనాలోని గ్వాంగ్‌జౌకు బయలుదేరింది.

11

100 మంది రౌడీషీటర్లు

బైండోవర్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో నగర పోలీసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సహా మరో 100 మంది రౌడీషీటర్లను బైండోవర్ చేశారు.

..:: 5లో

తప్పుడు ప్రచారం చేస్తున్నారు

- నిరాధార ఆరోపణలతో మీడియా కథనాలు
- నన్ను అప్రదిష్ట పాలు చేయాలనుకుంటున్నారు
- పరువు నష్టం దావా వేస్తా, కేసులు పెడతా
- పర్యాటక, ఆబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, అక్టోబర్ 27 : ఒక వర్గం మీడియా, సోషల్ మీడియా తనపై పని కట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. ఆర్టీఐ ద్వారా కొన్ని శాఖలకు సంబంధించిన సమాచారాన్ని అడిగించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనపై నిరాధార ఆరోపణలు ప్రచురించి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. వికృత రాజకీయాలు చేస్తున్నవారిపై చట్టపర చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేయడంతో పాటు పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. తన పరువుకు భంగం కలిగించేలా, తనను అప్రతిష్ఠపాలు చేసేందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా కుట్ర పన్నుతున్నారన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు వ్యక్తులు వర్గాలు ఈ విధంగా అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రజలలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అసత్య ప్రచారంపై ఇప్పటికే చట్టపర చర్యలు ప్రారంభించామని చెప్పారు. 'నేను ప్రజా సేవకుడిగా నేను ఎల్లప్పుడూ ప్రజల మన్ననలు పొందేలా నిష్పాక్షికంగా, పారదర్శకంగా పని చేస్తున్నాను. నాకు ఉన్న రాజకీయ ప్రస్థానం ప్రజల నమ్మకం మీదే నిలిచింది. ఇలాంటి తప్పుడు ఆరోపణలతో నా పేరు చెడగొట్టాలన్న ప్రయత్నాలు విఫలమవుతాయి' అని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.

నవంబర్ 3 నుంచి కాలేజీల బంద్

- 'ఫీజు' బకాయిలను వెంటనే చెల్లించాలి
- సర్కారు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- బకాయిలు అడిగితే 'విజిలెన్స్' అంటున్నారు
- బెదిరింపులకు ఈసారి భయపడేదే లేదు
- ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య వెల్లడి



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 27 : తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు సమ్మె సైరన్ మోగించేందుకు రెడీ అయ్యాయి. భవిష్యత్ కార్యచరణ సిద్ధం చేసుకొని ఆందోళనకు సన్నాహాలు చేస్తున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలనే డిమాండ్‌తో నవంబర్ మూడు నుంచి రాష్ట్రంలోని కాలేజీల బంద్‌కు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య పిలుపునిచ్చింది. ఇప్పటికే ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందించిన సమాఖ్య నిరవధిక బంద్ చేయాలని

..:: మిగతా 2లో



భద్రత మీద భారత్ సునిశిత దృష్టి

'ఆపరేషన్ సిందూర్' తర్వాత భారత్ త్రివిధ దళాల బలోపేతంపై మరింత దృష్టిపెట్టింది. మన సైనిక శక్తి ప్రపంచానికి తెలియడంతో సరికొత్త ఆయుధాలతోపాటు సరికొత్త సైన్యాన్ని అప్‌గ్రేడ్ చేస్తోంది.

11